

కొల్లాపూర్ 13వవార్డులో ప్రచారం చేస్తున్న బీరం బిచ్చమ్మ

## అభివృద్ధి చేసిండు.. ఆదరించండి

కొల్లాపూర్, నవంబర్ 8: అనతికాలంలోనే కొల్లాపూర్ పట్టణాన్ని సుందరంగా అభివృద్ధి చేసి తీర్చిదిద్దిన బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని ఆదరించి మళ్లీ గెలిపించాలని ఎమ్మెల్యే , మాతృమూర్తి బీరం బిచ్చమ్మ ఓటర్లను కోరారు.బుధవారం ఆమె 13వ వార్డు లో ఆవార్డు పార్టీ ఇన్‌చార్జీ శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కోఆప్షన్‌సభ్యుడు రుక్మద్దిన్, నాయకులు సాయిరాంయాదవ్, కాడంశ్రీనువాసులుతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో బీరం హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన న్యాయ విజ్ఞాన సదస్సు

కొల్లాపూర్, నవంబర్ 8: పట్టణంలోని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో మండల న్యాయ అధికార సేవా ఆ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సు విజయవంతంగా ముగిసింది. ముఖ్యఅతిథిగా న్యాయమూర్తి ఆర్వీ ఎస్ఎస్ మిథున్ తేజ హాజరై మాట్లాడారు. క్షణికావేశాలకు లోనై పరస్పరం ఘర్షణలకు పాల్పడి ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకొని కోర్టుల చుట్టూ తిరగడం మూలంగా వ్యయం,సమయం వృథా అవుతుందన్నారు. ఆవేశాలకు లోనుకాకుండా మధ్యవర్థిత్వం ద్వారా ఉభయపక్షాలు సామరస్యంగా కేసులు రాజీచేసుకోవడం ఉత్తమని న్యాయమూర్తి పేర్కొన్నారు. సమావేశంలో లీగల్ సర్వీసెస్ కమిటీ ప్రతినిధులు,న్యాయవాదులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలపై ఈఆర్వోతో ఎస్పీ సమీక్ష

కొల్లాపూర్, నవంబర్ 8: ఎన్నికల నేపథ్యంలో కొల్లాపూర్ నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిస్థితి పై స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ బుధవారం మధ్యాహ్నం ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయలో సమీక్షించారు. మండలాల వారీగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ఆరా తీశారు. ఎన్నికల విధులపై పలు సూచనలు చేశారు. సమీక్షలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీకాంత్, నాగర్‌కర్నూల్ డీఎస్పీ మోహన్‌కుమార్, స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యాలాద్రి, ఎస్సై బీవీ రమణ తదితరులున్నారు.

**పోలీసుస్టేషన్‌ను తనిఖీ**

కోడేరు, నవంబర్ 8: మండల కేంద్రమైన కోడేరు పోలీసుస్టేషన్‌ను ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ బుధవారం తనిఖీ చేశారు. ఫిర్యాదుల రిజిస్టర్, ఇతర రికార్డులను పరిశీలించారు. ఎస్ఐ శేఖర్‌రెడ్డితో పలుకేసులు, ఇతర విషయాలపై ఆరా తీశారు. కేసులు పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. ఆయన వెంట డీఎస్పీ మోహన్‌కుమార్, యాలాద్రి, ఎస్ఐ శేఖర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**చెక్‌పోస్టును తనిఖీ చేసిన ఎస్పీ**

పెద్దకొత్తపల్లి, నవంబర్ 8: మండల పరిధిలోని ముష్టిపల్లి స్టేజి దగ్గర ఉన్న చెక్‌పోస్టును బుధవారం జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తనిఖీ చేశారు. నిత్యం అలర్ట్‌గా ఉండాలని సూచించారు. ఇప్పటివరకు నమోదు చేసిన కేసులు, నగదు గురించి ఆరా తీశారు. ఆయన వెంట పోలీస్ అధికారులు ఎస్ఐ రాజు తదితరులు ఉన్నారు.

## కొల్లాపూర్‌లో పోలీస్ కవాతు



కొల్లాపూర్ పట్టణంలో పోలీసు భద్రతా దళాల కవాతు

కొల్లాపూర్,నవంబర్ 8: తెలంగాణలో శాసనసభకు జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా ప్రజల్లో భయాందోళనలు చోటు చేసుకోకుండా భారత సరిహద్దు భద్రత పోలీసులు,స్థానిక పోలీసులు బుధవారం సాయంత్రం కొల్లాపూర్ పట్టణంలో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ డీఎస్పీ మోహన్‌కుమార్ పర్యవేక్షణలో స్థానిక సీఐ యాలాద్రి, ఎస్సైలు బీవీ రమణ,రాజు పాల్గొన్నారు.

# మేమంతా గులాబీ జెండా వైపే

- **సున్నపుతండాలో కాంగ్రెస్ ఖాళీ**
- **80మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరిక**

కొల్లాపూర్, నవంబర్ 8: కొల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు నిస్తూ గులాబీ జెండాకు సున్నపు తండావాసులంతా బుధవారం జైకొట్టారు. మొత్తం 80మంది కాంగ్రెస్ నుంచి గులాబీదండులోకి చేరారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల పరిధిలోని సున్నపుతండాలో గిరిజన నాయకుడు సునిల్‌నాయక్ నేతృత్వంలో ఎమ్మెల్యే బీరం సతీమణి విజయమ్మకు గిరిజన మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆమెకు తండాగిరిజనులు శాలువాకప్పి గజమాలతో సన్మానించారు. అనంతరం సున్నపుతండాలోని బీరం విజయమ్మ సమక్షంలో కాంగ్రెస్‌కార్యకర్తలు ఆ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే బోడబండతండాకు చెందిన 50 మంది గులాబీ దళంలో చేరారు. కార్యక్రమంలో హతిరాం, స్వామి, చంద్రు, బాలాజీ, రమేశ్, జైరాం, బలరాం తదితరులు పాల్గొన్నారు.

**కోడేరులో తోబుట్టువుల ప్రచారం**

కోడేరు, నవంబర్ 8: కొల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బీరంహర్షవర్ధన్‌రెడ్డి గెలుపు కోసం ఆయన తోబుట్టువులు ఉమాదేవి, వీణ బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రఘువర్ధన్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2018లో హర్షవర్ధన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికై తొలిసారిగా కోడేరుకు వచ్చిన సందర్భంగా కోడేరు రోడ్డు, బస్టాండ్ ప్రాంగణాన్ని చూసి చలించిపోయారన్నారు. ఆనాడు కోడేరు బీఆర్ఎస్ నాయకులు సూచన మేరకు ప్రధాన రోడ్డుపై డస్టుతో పాటు కంకర వేయించి బురదలేకుండా చేయడంతో పాటు డబుల్ రోడ్డును వేయించారని అన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు పనులు చేసే నాయకుడికి, గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో రాజశేఖర్ గౌడ్, పవన్‌రెడ్డి, బద్దుల శేఖర్‌యాదవ్, సర్పంచు వెంకటస్వామి, సుధాకర్‌రెడ్డి, శ్రీశైలం, వెంకటస్వామి, లిటిల్ సోల్జర్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరిన పుల్గర్‌చర్ల ఉప సర్పంచు బిజ్జ నరేష్ బృందానికి గులాబీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే బీరంహర్షవర్ధన్ రెడ్డి

## మా ఊరికి రోడ్డెయ్యలేదు జూపల్లి

- **అభివృద్ధి చేసే బీరంకే మా మద్దతు**
- **పుల్గర్‌చర్ల ఉప సర్పంచ్ బిజ్జ నరేశ్**

వీపనగండ్ల, నవంబర్ 8: మండలంలోని పుల్గర్‌చర్ల గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ బిజ్జ నరేశ్, హామాలి సంఘం అధ్యక్షుడు బిజ్జ బాలచంద్రయ్యతో పాటు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు వర్గానికి చెందిన పలువురు నేతలు కార్యకర్తలు స్థానిక సర్పంచు ఎద్దుల అరుణ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అభివృద్ధి చేసే బీరంకే సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. 19 సంవత్సరాల పరిపాలనలో సొంత అభివృద్ధి తప్ప ..కొల్లాపూర్ ప్రాంతానికి మాజీ మంత్రి జూపల్లి చేసింది ఏమీ లేదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత చేసిన అభివృద్ధి కళ్ల ముందే ఉందని..కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. పెంట్లవెల్లి అడ్డ రోడ్డు నుంచి పుల్గర్‌చర్ల మీదుగా డబుల్ రోడ్డు నిర్మించిన విషయం మండల వాసులు గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి గ్రామ అధ్యక్షుడు కోదండం యాదవ్, బీఆర్ఎస్ నాయకులు గాలెన్న, నరేశ్‌యాదవ్, జుర్రు బొజ్జన్న తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సతీమణి బీరం విజయమ్మ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన సున్నపుతండావాసులు



కోడేరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీరం సోదరీమణులు

# కలిసికట్టుగా పనిచేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న అభిలాశ్‌రావు

పాన్‌గల్, నవంబర్ 8: కార్యకర్తలు గ్రామాల్లో సమన్వయం, సమష్టి కృషితో పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొందామని నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త రంగినేని అభిలాశ్ రావు, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వివిధ గ్రామాల ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గ్రామగ్రామాన విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించాలన్నారు. రానున్న ఎన్నికల దృష్టా సీఎం కేసీఆర్ పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోపై ప్రజలకు వివరించాలని కోరారు. ఆయా గ్రామాల్లో కేటాయించిన బూత్ లెవల్ బాధ్యులు వివిధ సంక్షేమ పథకాలు అమలుతీరును ప్రజలకు దృష్టికి తీసుకెళ్లి ఓట్లు వేయించాలని కోరారు. ప్రజల కష్ట సుఖాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అన్నీ కష్టాలేనన్నారు. పేదల సంక్షేమంకోసం పాటుపడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. సమావేశంలో జెడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండి. మునిరొద్దిన్, రైతు బంధు మండల కోఆర్డినేటర్ వెంకటయ్య నాయుడు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాముయాదవ్, మాజీజెడ్పీటీసీ రాంమ్మూర్తి నాయుడు, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్‌నాయక్, సోమ్‌నాథ్‌నాయక్, తిరుపతయ్య సాగర్, రఘుపతినాయుడు, దశరథ్‌నాయుడు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు, సింగిల్‌విండో డైరెక్టర్లు, బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యాసామర్థ్యాలు పెంపొందించాలి

పాన్‌గల్,నవంబర్ 8: విద్యార్థుల విద్యాసామర్థ్యాలు పెంపొందించాలని ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి, మండల విద్యాధికారి లక్ష్మణ్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని దవాజీపల్లి, మాందాపూర్ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను వారు సందర్శించి ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలు పరీక్షించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించడంతోపాటు విద్యార్థులను చదువుపట్ల ప్రోత్సహించాలని చెప్పారు. అనంతరం పాఠశాలలలోని ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లోని తగిన సౌకర్యాలు పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



దవాజిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలు పరీక్షిస్తున్న అధికారులు